**JET1-2-TE**

# వదలని నొప్పి, అవిటితనం, వ్యాధుల వావహారణ లోదేవుడు నీకెలా సహాయపడతాడు? ప్రోగయరం 2

**అనౌన్సర్:** ఈ రోజు Ankerberg Show లో వదలని నొప్పి, లేక మరణాంతక వ్యాధి వచ్చినప్పుడు దేవుడు మీకు ఏవిధంగా సహాయపడతాడు ?

**డా. మైకేల్ ఈస్లీ :** మునుపు నేను సోఫాలో కుర్చుని, cindy తో మాటలడుతూ వాడిన మందుల వ్యతిరేక ప్రభావం, వ్యాధుల తోటి, ఆవేదన భరించ లేక ఇకపై నేను ఏంచెయ్యాలనుకుంటు, కన్నీరు కార్చిన సందర్భం గుర్తున్నది. మేమెలా బ్రతకాలి?

**జొని ఎర్కసస్ తడ:** అపోస్తలుడైన పౌలు, ఆసియాలో ఉన్న తన సహోదరులకు, " ఆసియాలో మాకు ఏర్పడిన శ్రమను గూర్చి మీకు తెలియకుండుటమాకు ఎంత మాత్రం ఇష్టం లేదు. మా శక్తికి మించిన భారము వలన కృంగి పోతిమి. చనిపోవాలనే కోరిక కూడా కలిగిందని" అతడు రాశాడు. హలో! నాకు ఇ కోరిక పలుమార్లు కలిగింది.

**అనౌన్సర్:** నేటి మన అతిధులు: Joni Eareckson Tada ఈమె అవిటివారికి సేవ చేస్తున్న అంతర్జాతీయ సమస్త, of "Joni and Friends", స్తాపకురాలు. ఇంకా, Dr. Michael Easley,- Moody Bible Institute లో అద్యక్షులుగా ఉన్నారు. Brentwood, Tennessee Fellowship Bible చర్చిలో పాస్టర్గా సేవచేస్తున్నారు. ఈ John Ankerberg Show ప్రతేక కార్యక్రమానికి మిమ్ముకు ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాము. ఈ రోజు మావద్దకు ఇద్దరు ముఖ్య అతిధులు వచ్చారని చెప్పాము. Joni Eareckson Tada and we've got Dr. Michael Easley. ఇక్కడికి వచ్చారు. ఈ రోజు Dr. Michael Easley మాట్లాడతారు. ప్రసంగాంశం అద్భుతమైనది. మైకేల్ శరీరంలో నిరంతరం భాధ joni కూడా అంతే మీలో పలువురి పరిస్థితి కూడా ఇదే.

మీకు జీవితంలో ఉన్న ఆధారాలన్నీ కులిపోయినప్పుడు మీ భర్త మీకు సహాయం చేయలేని స్థితిలో ఉన్నప్పుడు, భార్య సహయం చెయ్యలేనపుడు, ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారనే అంశాన్ని గురించి మైకేల్ భోదించ బోతున్నారు. మీరు అలాంటి స్థితిలో ఉన్నారా?

మైకేల్ గతంలో మీ జీవితంలో జరిగిన సంఘటనలను మా ప్రేక్షకులకు చెప్పండి. ప్రతిదినము వెయ్యి రేడియో స్టేషన్లలో నా ప్రోగ్రాంలు రావాడానికి "Ankerberg, నువ్వి పని చెయ్యాలని " నాతో చెప్పాడు. ఇద్దరం కలిసి ఒక పుస్తకం రాశాం, కొద్ది కాలం తర్వాత, ఈ టివి సేవను, దైవాశీర్వాదాలతోటి ప్రపంచమంతా సాగించగలుగుతున్నాను. ఇతడే నా సేవకు కారకుడు ఐతే ఈ ప్రమాణంలో కొన్ని సమస్యలొచ్చాయి. మీరు జరిగిన సంగతులను చెప్పాలి.

**డా. మైకేల్ ఈస్లి :** మీరు ఇది అద్భుతమైన ప్రోగ్రాం అన్నారు గాని నాకు వదలని నొప్పి మీ మటను అంగీకరించ లేను. తప్పు చెప్పారు. రెండు వేల ఒకటిలో పిరుదుల్లో నొప్పి మొదలయ్యింది. వారానికి మూడు సార్లు బాల్ ఆట ఆడే వాడిని. నాకొక కోచ్ ఉండేవాడు. నలబై యేళ్ళు వచ్చినా ఎంతో బలంగా ఉండే వాణ్ణి, కొద్దికాలం తర్వాత వెన్నెముక క్రింది భాగంలో సమస్య ఉన్నదని వైద్య పరిక్షలలో తెలిసింది. నాకు వెన్నెముకలో రెండు సార్లు ఆపరేషన్ చేసరుగాని నొప్పిమాత్రం వదలకుండా వేధిస్తూండేది.

తర్వాత 2008 లో, సిండితోటి నేను వైద్య మాత్రను ప్రారంభించాను. మా స్నేహితుల పలుకుబడి తోటి, u.s లోని ఐదుగురు ప్రముఖ వెనెముక డాక్టర్లను  సంప్రదించాగలిగము. కోతకాలం తర్వాత నా మెడవెనుక వెన్నెముకలో సర్జరీ చెయ్యాల్సి వస్తుందని వాళ్లందరూ చెప్పారు. ఇది శుభవార్తయే కాక దుర్వార్తకుడా దీర్ఘకాలిక నొప్పితోటి, పలువురు డాక్టర్లు రాసి ఇచ్చిన రకరకాల మందులు వాడుతూ జీవితాన్ని కొనసాగిస్తున్నాను . cindy ఎంతో ప్రేమగా చూచుకునేది. ken కూడా మంచి భర్త అని నాకు తెలుసు ఐతే నీకు దేవునికీ మధ్య మత్రమే కొన్ని పనులు జరుగుతాయి. నొప్పిని తగ్గించే మందులు పనిచేయ్యనపుడు ఒంటరి స్థలాల్లో జీవించ వలసి వస్తుంది. మందులను నేను మనసు మళ్ళించే వైద్యం  అంటాను. ప్రక్కప్రభావాల వలన నొప్పిని మరచి పోతామే గని ఈ మందులు వ్యాధిని మాత్రం తగ్గించవు

**డా. జాన్ ఆంకర్ బర్గ్:**    :  ఔను వినండి మీరు గతంలో  Moody Bible కాలేజికి అద్యక్షులుగా పనిచేశారు. ఇప్పుడు అమెరికాలోని ఉత్తమ ప్రసంగాల్ని ఆసక్తిగా వింటుంటారు. దేశంలో అనేక మూలల్లో మీరు ప్రసంగిస్తున్నారు. మీ వేగాన్ని నేను అందుకోలేకున్నను.   Moody కాలేజిలో రోజుకు, పది, పదిహేను సార్లు బోధించారు. ఆ తర్వాత మీ శరీరం లోకి నొప్పిమాత్రం తగ్గానే లేదు.ప్రతిక్షణం నొప్పితో బాధపడేవారు.

**డా. మైకేల్ ఈస్లి :** నా బరువు 170పౌన్లుకు తగ్గి పోయింది.రెండొందల పౌన్లుబరువుండాలి.రకరకాల మత్తుమందుల తోటి వైద్యం చేస్తున్నందున కారు తోలలేక పోయాను. ఆ మత్తుమందుల ప్రభావంవలన,కారులో  ఎందుకు ఎవరైనా నాతోటి తీసుకు వెళ్లాలి.నేను ఒక రోజు సోఫాలో కుర్చుని నాకువచ్చిన వ్యాధిగురించి బాధ పడుతూ cindy తో మాట్లాడుతున్న సమయంలో మందుల దుష్ప్రభావాలను గురించి తలుస్తూ ఈ నొప్పిని ఎలా భరించాలని కన్నీరు కార్చిన సందర్భం నాకింకా గుర్తున్నది. ఎలా ఓర్చుకోను? కొండ పైనుండి దూకి చనిపోవాలని ఉన్నదన్నాను. ఆత్మహత్యలోచన లేదు. నాకా ఆలోచనలేదు.

ఐతే ఆ భాధలో అలా అనిపించింది. ఈ నొప్పితో బ్రతుకు వ్యర్ధం. ప్రభువా, నన్ను నీ వద్దకు తీసుకో ఆమె ఒక మాటను చెప్పింది. ఆ మాట నన్నెంతగానో బలపరచింది. ఆమె ఓదార్చింది. నేనిక ముందుకు సాగలేను. భాధ భరించలేనన్నాను. మన జీవితాన్ని గమనిస్తే, దేవుడిప్పటి దాకా కాపాడుతూనే ఉన్నాడు. దీని తర్వాత కూడా కాపాడడా? అన్నది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఊ ఇది ఎంతో చక్కని మాట దీన్లోనన్నాశ్చర్య పరచే దేమిటంటే , ఎందుకిలా జరిగిందని మీరు దేవుణ్ణి అడగనే లేదు . ఎందుకీ వ్యాధి వచ్చిందని అడగనే లేదు ఐతే ఈ నొప్పిని ఎలా భరించాలనే అంశం పైననే మీరు ముఖ్యంగా దృష్టిని నిలిపారు.

డా. మైకేల్ ఈస్లీ : నొప్పిని తగ్గించే డాక్టర్ ఉన్న ఆస్పత్రికి వెళ్లి, రకరకాల భాధలలో, నొప్పులు భరిస్తున్న రోగులను చూసాను కారణాన్ని నేను దేవుణ్ణి అడగలేదు దేవుణ్ణి నిందించ లేదు. ఈ నొప్పిని గురించి ఆలోచించకుండా మనసును మళ్ళించడానికి నా వద్ద వాక్యపు జావాబు లున్నాయి. ఐతే ప్రభువా, ఈ నొప్పితో ఎలా జీవించడం? రేపటి దినాన్నేలాగడపడం? నా బిడ్డల్ని ఊరికె తిట్టకుండా, సిండీ పై కోప్పడకుండా ఆరాధనలతో ప్రజలను కసురు కోకుండా ఎలా ఉండటం? ఎందుకంటే సదాఇలాంటి నొప్పిని భారిస్తున్నప్పుడు, ఇలాంటి వన్నీ జరుగుతుంటాయి. ఈ నొప్పిని మనం తగ్గించడం కుదరదు. కొత్త ఉపాయాలను వెతుకుతుంటాము. ఇలా బ్రతకడం చాలా కష్టం. పలువురు అలాగే బ్రతుకు తున్నారు. కనుక నేనే తరచుగా, ప్రభువా, నీవు అద్భుతం చేయనక్కర్లేదు. బలమైన విస్వాసాన్నివ్వమని కోరేవాణ్ణి లాజరుకు ఒక అద్భుతం లభించింది. మృతులలోంచి లేపబడ్డాడు. ఐతే మళ్లి చనిపోయాడు. ఇదేమీ లాభకరం కాదని నేననుకుంటున్నాను. కనుక, మరణం వరకు నా జీవితం ఎలాగుండాలి?

డా. జాన్ ఆంకర్ బర్గ్:	: ఊ .. మీరు సర్జరీలోంచి వచ్చిన తరువాత, అంతేకాక, లోనికి వెళ్లకముందు కూడా మనం మాట్లాడుకున్నాం, సర్జరీతర్వాత మీరు లేచినిల్చుని నడవగలిగితే సర్జరీలో ఏం చేసారనే వివరాన్ని తర్వాత చెప్పండి. సర్జరీతర్వాతమీరు బిల్లిగ్రాహం చర్చికి వెళ్లి ప్రసంగించాలని చెప్పను. ఈ భాదల అనుభవం లోంచి దేవుడు మీకు తెలిపిన సత్యాలను ప్రజలకు చెప్పలన్నను. ఆ సత్యాల ప్రకారం మీరు జీవితం గడపాలి. తరవాత ఇక్కడికి రావలన్నాను. నేను మీ ప్రసంగాలను విన్నాను. చాలా చక్కని ప్రసంగాలు ఔను. అక్కడి ప్రజలకు మీరు చెపిన సంగతులను, మీ భాదల అనుభవాలను మాకు చెప్పండి. మీరు వాడిన నొప్పి తగ్గించు మత్రల పేర్లు కూడా మాకు చెప్పారు. ఎందుకంటే మా ప్రక్షకుల్లో పలువురు ఇవే మాత్రలను వాడారు. మాత్రలవల్ల ఫలితం లేనందున మీరు యేసు వైపు తిరిగానని చెప్పారు. ఆమాట ఎందుకన్నారో మీరు వివరించాలి. ఆ ఊహ ఎక్కణ్ణుంచి వచ్చింది. వివరించండి.

డా. మైకేల్ ఈస్లి : నిజమే రెండు ముఖ్య మైన భాగాలున్నాయి. joni ఆ వాక్యాలను గతవారం ప్రోగ్రాంలో తెలిపింది.శిష్యులను మీరు కూడా విడిచి వెళ్ళాలను కుంటున్నారా? అని యేసు అడిగాడు యేసు యొక్క మానవత్వం, శిష్యులు పరిస్థితులకు స్పందించడం, ఈ వాక్య భాగంలో చూడగలము. పేతురు, ప్రభువా, నీవద్ద మత్రమే నిత్య జీవమున్నదన్నాడు. ఎవని వద్దకు వేళ్ళగాలమన్నాడు. కనుక డాక్టర్లు Opana, Oxycontin, Gabapentin లాంటి అనేక మందుల్ని మీపై ప్రయోగించినా నొప్పి తగ్గినప్పుడు. మీరు నేను అనుభవించిన స్థితి లోకి చేరుకుంటారు. గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడని చెప్పుతున్న హెబ్రీ ప్రత్రిక లోని వచనం ఎంతో అద్భుత మైనది. నా వేదనను అర్ధం చేసుకోగల ప్రధాన యాజకుడు ఉన్నాడని హెబ్రీ పత్రికలో పౌలు చెప్పిన మాట నాకు నచ్చింది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : చదువు తున్నాను. ఆ వచనాన్ని తెరపై చూస్తున్నాము తర్వాత మీకు తోచిన వాఖ్యానాలు చెయ్యండి. 4 :14 = ఆకాశమండలము గుండా వెళ్ళిన యేసు అను ప్రధాన యాజకుడు మనకు ఉన్నందున మనం ఒప్పుకున్న దానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధాన యాజకుడు మన బలహీనతల్లో మనతో సహాను భావం లేనివాడు కాదు గాని అన్ని విషయాల్లో మనవలె శోధింప బడినా, సమయోచితమైన సహాయం కొరకు కృపపొందునట్లు కృపాసనం వద్దకు చేరుదము దాన్ని వివరించి చెప్పండి.

డా. మైకేల్ ఈస్లీ : జాన్, నేను, అపరేషన్ల తర్వాత నొప్పినుండి కోలుకుంటు ఈ వాక్యభాగాన్ని లోతుగా ధ్యానిస్తున్న సమయంలో నా జీవితంలో కూడా ఒక ప్రధాన యాజకుడున్నాడనే సత్యాన్ని తెలుసుకొగలిగాను. ప్రధాన యాజకుడు విజ్ఞాపన కర్త.పాతనిభంధన కొత్త నిభంధన రెండిట్లో ప్రధాన యజకుడున్నాడు. కనుక పరలోకాన్ని విడిచి క్రిందికి దిగి వచ్చిన దేవుని కుమారుడు యేసు క్రీస్తు ఇక్కడ కనిపిస్తున్నాడు. నా భాదను అర్ధం చేసుకునే వ్యక్తి ఉన్నాడని ఈ వాక్యం చెపుతున్నది. యేసు మన పై సంతాప పడుతున్నాడని పొలుచేప్పున్నాడు. సంతాప మంటే కేవలం మన భాదను అర్ధం చేసుకోవడమే కాక మనలో ఉన్నాడు అదే ఆమాటకు అర్ధం మనం ఇతరుల కష్టాన్ని అర్ధం చేసుకోవడం గురించి, సంతాపాన్ని గురించి చెప్పుకున్నాం క్రిస్తులో ఈ రెండు గుణాలు ఉన్నాయి. కనుక నా తరపున వ్యాజ్యమాడుతూ నా వదలని నొప్పిని, కృంగుదలను, నిరుత్సాహాన్ని, నా బిడ్డ మరణం వలన నేను అనుభవిస్తున్న విపరీతమైన పూర్తిగా అర్ధం చేసుకోగల ప్రధాన యాజకుడు. నాకు ఉన్నాడు. జీవితంలో మనకు వచ్చే వ్యాధులను, సమస్యలను ఆయన అర్ధం చేసుకుంటాడు.ఆయన అర్ధం చేసుకోలేని భాధ ఒక్కటి లేదు వేదాంతం చదివిన మనస్సు దీన్ని అర్ధం చేసుకోలేదు. ఐతే ఇలాంటి ప్రధాన యాజకుడు మనకున్నాడని చెప్పగలను. మన భాదను అర్ధం చేసుకుంటాడువిశ్వాసాన్ని బలంగా పట్టుకోవాలి. ఐతే నేను దేనిని విశ్వసించాలి ? నా ఆధారాలన్నీ

కులిపోయినపుడు, నా అనుభవం నాకు ఏ సంగతులను భోదిస్తున్నా, నేను విశ్వసించిన దాన్ని బలంగా పట్టుకుంటున్నానా? నా అనుభవం, దేవుణ్ణి, సంఘాన్ని, దేవుని ప్రజలను నమ్మ వద్దని చెపుతుంటుంది. ఇలాంటి భాధలు  నిండిన జీవితంలో దేవుడు ననేందుకు ఉంచాలి? ఈ నొప్పిని నియంత్రించే మార్గాన్ని చూపించండి దేవా? నేనూరాకే ననపెట్ట కూడదు. ఇతరులు నన్ను చూసి విసుక్కోకూడదు. యేసు మనపై దయ చూపిస్తాడు. నా  ప్రియ మిత్రుడొకరు ఎముకల వైద్యునిగా ఉన్నాడు.నా మెడ వెనుక భాగంలో వెన్నుపూసలో ఉన్న ఏడు చిన్న ఎముకలు అన్ని ఒకటిగా కలసిపోయాయి. డిస్కుల నన్నిటిని తొలగించారు. వాటి వాటిస్థానంలో కడ్డీలను, పిన్నులనూ ఇంకా వేటి నో పెట్టి భిగించారు. వేటిని పెట్టి బిగించారో నాకు సరిగ్గా తెలియదు. ఇంకా  రక రకాల వస్తువుల్ని పెట్టి బిగించారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    :  ప్రాణాల్ని కాపాడేందుకలా చెయ్యాల్సి వచ్చింది.

డా. మైకేల్ ఈస్లీ : నేను wheelchair లోనే ఉండ వలసిన పరిస్థితి. ఈ అపరేషస్ చెయ్యకపోతే నా కాళ్ళు కదలవని చెప్పారు. మరో మార్గం లేక సర్జరీ చేయించు కోవాల్సి వచ్చింది ఐతే, సర్జరీ చేయించుకున్న తర్వాత కోలుకోడానికి  చాలాకాలం పట్టింది. పలువురు డాక్టర్లతో మట్లాడాను. రకరకాల అభిప్రాయాలు. సర్జన్లకు కొయ్యడం వృతి నా స్నేహితుడొకడు బ్రతుకు తెరువుకు సర్జరీలు చేస్తున్నాడు. అతనిక్కూడా నాలాంటి సమస్య వచ్చింది. వెన్నుపూస ఎముకల వ్యాధితో విపరీతమైన నొప్పి నేనతడికి ఫోన్ చేసి డాక్టర్లు చెప్పిన మందులు చెప్పి ఏం చెయ్యాలని అడిగితే నీవు ఆ మందులు వాడవద్దు. నేను చెప్పిన   మందులు వాడమన్నాడు. సరే, joni, నువ్వు చెప్పపు గనుక నేను  నీ మందులే వాడతాన్నాను. అతడికీ నాకున్న వ్యాధే వచ్చింది. అతడు వృత్తిపరంగా సర్జస్ గా పని చేస్తూనే శరీరంలోని వ్యాధిని జాగ్రత్తగా గమనిస్తూ ఆ వైద్యం వలన పూర్తిగా ప్రయోజనముండదని గ్రహించి,  నాకు సర్జరీ చెయ్యడం మంచిదికాదన్నాడు. నేనతన్ని అధికంగా

నమ్ముతున్నాను. సర్జరీ గురించి ఇతడికి పూర్తిగాతెలుసు. ఈ భాదననుభవించాడు. ఈ వ్యాధికి సర్జరీలు చేస్తున్నాడు. నాపై సంతాప పడగలిగిన వ్యక్తి గ్రహిస్తాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : గ్రహిస్తాడు.

**డా. మైకేల్ ఈస్లి :** గ్రహిస్తాడు. క్రీస్తు గ్రహిస్తాడు మన జీవితంలో వచ్చే భాదాల్ని, సమస్యల్ని, ప్రతీ కష్టాన్ని మన ఈ ప్రధాన యాజకుడు అర్ధం చేసుకోగలడు. కనుక, ఆ కృపాసనం వద్దకు చేరుకుందాం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, చిన్న విరామం మేము వెంటనే వచ్చేస్తాము. చిన్న విరామంతీసుకున్న తరువాత, మేము మరల స్టూడియో లోకి వచ్చి మన ప్రధానయాజకుడు ఘనుడని చెప్పభోతున్నాం. ఇది మీకు అర్థమౌతున్నదా? ఇది ఎలా పనిచేస్తుంది? మీరు విపరీతమైన బాధలలో ఒంటరిగా ఉన్నప్పుడు ఈ వాక్యం మీకు ఏవిధంగా సహాయ పడింది? మంచిది. తిరిగి వచ్చి ఆ సంగతులను చర్చిద్దాము ట్యూన్లో ఉండండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిదిమళ్ళీ వచ్చాం. మనం Joni Eareckson Tada తోనూ, Dr. Michael Easley తోనూ మట్లాడు తున్నాము. వదలని నొప్పుతో నిరంతరం కష్టపడుతూ సహాయం కోసం ఏవైపు తిరగాలనే సంగతిని Michael's చెప్పుతున్నాడుమీరు యేసు వైపు తిరిగారు. ఈ ప్రధాన యాజకుడు మన శోధనల యందు మనపట్ల సంతాప పడతాడని మీరంట్టున్నారు. దాన్ని వివరించండి.

**డా. మైకేల్ ఈస్లి :** చూడండి. వదలని నొప్పిని మనం సరిగా నిర్వచించ లేము ఈ నొప్పిని భరించ లేక కొండపై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తుంది. నొప్పిని నియంత్రించడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాను. నొప్పి కొంచం తగ్గితే, దేవుని స్తుతిస్తూ పనులు చేసుకుంటాను , నొప్పి ఎంత తీవ్రంగా వస్తుందనేది

నేకు తెలుసు. మీరు తీవ్రమైన శిరోభారంతో పని చెయ్యలేక, తలనొప్పి మాత్రలు మింగే నొప్పి కంటే నాకు శరీరంలో వచ్చే నొప్పి, పది పన్నెండింతలు ఎక్కువగా వస్తుందని నేను ప్రజలకు చెపుతుంటాను. పండ్లు నూరుతూ ఉంటాను, ముఖం వాడుతుంది. డాడి, నువ్విప్పుడు మరిముసలివాడిపై పోయావని నాపిల్లలంటారు" ఇలా ప్రోత్సహించి నందుకు Thanks అంటాను. కాలక్రమంలో నిరాశవస్తుంది.

ఐతే క్రీస్తు మానవుడుగా వచ్చాడని గ్రహించాను. శ్రమలు అనుభవించాడు . అదిక దెబ్బలను భరించారు. మన ప్రధాన యజకుడు మనవ జ్ఞానానికి అందని విపరీతమైన శరీర బాధలను అనుభవించడమే కాక, వేదాంత పరంగా కూడా మనం అర్థం చేసుకోలేని దేవుని నుండి ఎడబయాడమనే బాధను భరించాడు. కనుక మీ అందరికొరకు, పేరు పేరు వరుసన మనందరి కొరకు తండ్రి ఎదుట, విజ్ఞాపన ప్రార్థన చేస్తున్న దృశ్యాన్ని నేను మనసులో ఉహించుకుంటున్నాను. మన కోసం మనవ రూపదారిగా వచ్చిన దేవుడు మాత్రమే ఈ విధంగా సంతాపపడగలడు. మన బలహీనతలు తెలిసిన క్రీస్తు.

ఎలాంటి వ్యాధి ఐనా, నరాల సంబందిత వ్యాధి ఐనా కాలేయం వ్యాధి ఐనా, చిత్త భ్రాంతిఐనా, మెదడు వ్యాధి ఐనా, ఏదైనా సరే ఆయనకు తెలుసు సమస్తం ఆయనకుతెలుసు క్రీస్తును గురించి మరో రకంగా ఆలోచించాలి. పరలోక సింహాసనంపై కూర్చున్న దేవునిలా కాదు. దేవుడు మనిషిగా తండ్రి ఎదుట నాకొరకు విజ్ఞాపన ప్రార్థన చేస్తున్న వ్యక్తిగా చూడాలి.ఆయన ఆత్మ నాలో నివాసం చేస్తున్నదని నమ్మాలి. నాకిది సరిగా అర్థం కాలేదు గాని ఆయన నాలో ఉన్నాడు. కనుక నాకు యిప్పుడు, దేవుని కుమారుని, రాజు యొక్క బిడ్డగా యేసు క్రీస్తు యొక్క ఆత్మ మూలంగా క్రీస్తు సిలువపై అనుభవించిన శ్రమల మూలంగా దేవునితో ఒక సంబంధం ఉన్నది.నేను సింహాసనం వద్దకు వెళ్ళగలను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఒక ఉదాహరణ చెపుతున్నాను నేనొక వ్యాఖన గ్రంథంలో చదివాను అవ్యాఖ్యాతలలో ఒకరు యేసుకు మనకు ఉన్న సంబంధాన్ని వివరించాడు' ఒక పియానోలో ఒక రాగాన్ని వాయిస్తే అదే రాగం మరొక పియానోలో కూడా ప్రతిధ్వనించడం ప్రారంభిస్తుంది. యేసు క్రీస్తు పరిపూర్ణుడైన వ్యక్తి. ఆయన గ్రహిస్తాడు. ఆయనకు భావాలున్నాయి.నొప్పిని గుర్తించినపుడు మన నొప్పితో కలసి స్పందిస్తాడు. మన భావాలతోటి కలసి ఆయన స్పందిస్తాడు. మనలో నడుస్తాడు.

డా. మైకేల్ ఈస్లి : మనుషులకు కలుగు శోధన మరొకటి మీకు కలుగలేదు. మనం కీర్తనల గ్రంధాన్ని పరిశీలించాలి మెస్సయ్యకు సంబందించిన కీర్తనలలో గేత్సేమనే తోటలో, సిలువపైన నాదేవా, నాదేవా నన్నెందుకు చేయి విడిచితి వంటున్నాడు. దీనికి మనం ఆత్మ ప్రకారంగా సైద్ధాంతికంగా అతిసయోక్తిని జోడించి క్రీస్తు ఒక ఉక్కు మనిషి అనీ, Superman.అనీ అంటున్నాం. ఆయన దేవుడు, ఆయన మనిషి అది మనకేన్నడు అర్ధంకాదు. ఐతే మన పాపానికి పరిహారం చెల్లించేందుకు ఆయన మనిషిగా రావాలి. చనిపోవాలంటే మనిషిగా ఉండాలి.చనిపోయి పునరుత్థానం చెందాలంటే దేవునిగా ఉండాలి. ఐతే, యేసు క్రీస్తు మనలో జీవిస్తాడనే అంశాన్ని ఆలోచిస్తే, అది నాకు సరిగా అర్థం కాలేదు. ఐతే ఈ రెండిటికీ ఏదో సంబంధం ఉన్నది. చీకటి సొరంగంలో ఉన్నప్పుడు భాధలో మూడు అంశాలు నాతో ఉంటాయి. నేను దేవుడు, నా నొప్పి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మంచిది. ప్రశ్న ఏమిటంటే, ఆయన మనల్ని మారమం టున్నాడు. మాత్రలు పని చెయ్యనప్పుడు, మందుల్లో ఫలితం దొరకనప్పుడు, నిరాశ కలుగుతుంది. ఎందుకు?

డా. మైకేల్ ఈస్లి : నాకిక వేరొక దారిలేదు. నేనిక ఏవైపుకు వెళ్ళలేను. దేవుని వద్దకు వెళ్ళాల్సిందే. ఫలిత ముంటుందో లేదో తెలియని రకరకాల మందుల వాడకం వలన ఏమి ప్రయోజనం? బాగైతే, మంచిదే నేను బాగావలేదు. వైద్యపరమైన కృంగుదళ లోకి వెళ్లాను, నాలో నిరాశానిస్ప్రహలు. వాక్యంలో మత్రమే

జీవమున్నది.నన్నీ ప్రధాన యాజకుడు ఆకర్షించాడు. హెబ్రీ పత్రికలో అవసరంలో నేను కృపాకనికరాన్ని పొదుతున్నా నన్నాడు

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఔను దైర్యముతో కృపాసనము వద్దకు చేరుదము అన్నాడు. దైర్యంగా పని చెయ్యాలి, Michael.

**డా. మైకేల్ ఈస్లీ :** ఔను, ఔను

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అప్పుడు మీకు ఆ రెండు దొరకుతాయి . ఆరెండు ఏమిటి?

**డా. మైకేల్ ఈస్లీ :** మొదటిది. కృపమీకు తెలిసిన దానికంటే కొంచం వ్యత్యాసంగా దీన్ని నిర్వచిస్తున్నాను. శిక్షకు పాత్రుల మైన మనకు ఆయన కృపను చూపిస్తున్నాడు. ఎందు కంటే దేవుడు కృపను చూపిస్తున్నాడు. దయతో కృపను చూపించడం కాదు అందరం శిక్షకు పాత్రులమే ఆపేందుకు బ్రేకులు, కండక్టరు లేని సరుకుల రైలులో మనం నరకం వైపుకు దూసుకు వెళ్తున్నాం కృప అనగా శిక్షకు పత్రులమైన మనకు రక్షణ లభిచడం కరుణ అనగా శిక్ష విధిని తప్పించు కోవడం. కనుక, మార్కులు,ప్రవర్తనా కూడా సరిగా లేని నా పద్దెనిమిదేళ్ళకుమారునికి తోలేందుకు కొత్త కారును. దేని తాళాలను, క్రెడిట్ కార్డును అందించానంటే అదే నిజమైన కృప అనిచెప్పాలి ఐతే నేను దయను చూపించి, ఇదిగో చూడు నీకు పరీక్షల్లో మార్కులు సరిగా రావడం లేదు. కొంచం శ్రద్ధ తీసుకుని చదువు నీ పై కరుణ చూపిస్తున్నా, కారును వాడుకో, అనాలి.కనుక కరుణ అనగా శిక్షకు పాత్రుల మైన మనకు రక్షణ లభించడం మనకు దేవుని కృప లభిస్తుంది. కరుణ అనగా దేవుడు మనకు న్యాయం తీర్పును బట్టి శిక్ష విధించక పోవడం. కరుణ చూపించ కుంటే మనం మాడిమసై పోవాల్సిందే.

డా. జాస్ ఆంకర్ బర్గ్:     :  మనం ప్రతీదినం పాపం చేస్తున్నాం.

డా. మైకేల్ ఈస్లీ : ప్రతీదినం, నిరంతరం.  ప్రతీదినం, నిరంతరం.పాపం చేస్తున్నానని గ్రహించుకుంటే అపాయంలోకి వెళ్లిపోతావు.

డా. మైకేల్ ఈస్లీ : ఎందుకంటే మనం  ప్రతీదినం ఆలోచనలు, చేతలు చూపులు, ధనాశ, దురాశ, చెడ్డ పనుల తోటి కుస్తీలు పట్టవలసి వస్తుంది. కనుక, కరుణతో దేవుడు మనకు రావాల్సిన తీర్పును అపు చేశాడు. సిలువపైన మన కోసం పరిహారం చెల్లించాడు. కనుక ఈ రెండిటిని అర్థం చేసుకుని, కొండపైనుండి  దూకుతానని ఉపమాన రీతిగా చెప్పినప్పుడు, నేనొక వైపుకు తిరగాలి. ఒంటరి నై పోవాలి లేదా, " ప్రభువా, నేను నా అనుభవాన్ని నమ్మకుండా విశ్వాసంతో నీ వద్దకు వస్తున్నాను. నేను అనుభవాన్ని నమ్మను అని యేసు తోటి చెప్పాలి. ఒప్పుకొన్న దాన్ని గట్టిగా పట్టు కొమ్మని పౌలు చెప్పాడు. మనమంటాం దేవా, ఇది న్యాయము కాదు. నా ప్రశ్నకు జవాబు చేప్పవు. నువ్వు నాకు సహాయ పడటం లేదు. ఇతరులకు ఆశీర్వాదాలు లభిస్తున్నాయి. నన్ను దీవించడం లేదు. ఈ సుడిగుండంలో పడితే ప్రమాదం. అందుకే ఎందుకని ప్రశ్నించను. ఎలా గంటాను. పడక లోంచి లేచే, ఆత్మవిశ్వాసం, కృప, ధైర్యాన్ని నాకుదయచేసి నిన్ను విశ్వాసం తో సేవించేలా కృప చూపండి.

డా. జాస్ ఆంకర్ బర్గ్:     :  తీవ్రమైన వ్యాధిలో ఆస్పత్రిలో ఉన్న మీ స్నేహితుడు కృప కాలంలో ఉన్నానని మీతో చెప్పిన చక్కని ఉదాహరణను గురించి చెపుతుంటారు. దానిని వివరించండి.

డా. మైకేల్ ఈస్లీ : అతడికి మెదడులో కేన్సర్. మెదడులో వచ్చిన  కేన్సర్ బాగా ముదిరి పోయింది. ఒక ఏడాది లేదంటే ఇంకొంచం కాలం బ్రతుకు తాడన్నారు

డా. జాన్ ఆంకర్ బర్గ్:    :  ఊ ... వ్యాధి ముదిరింది. చాలా క్లిష్టమైన పరిస్థితి.

డా. మైకేల్ ఈస్లి : రేడియేషన్ తో వైద్యం చెస్తూన్నారు. ముఖాన్ని ముసుగులో పెట్టి బల్లకు బిగించి వేస్తారు. ముసుగులో  కేన్సర్ పరికరాలు ఉంటాయి. బల్లకు  బిగించ బడిన బైబిల్ వచనాలను వల్లిస్తూ పడుకుంటాడు. ముసుగు లోపల తలను పెట్టి తలకు  బల్లకు బిగించి వేస్తారు కదలలేడు.  Michael, ఇప్పుడు నాముక్కు విపరీతంగా దురద పుడుతుంది. ముసుగులో అరగంట ఎలా పాడుకోవాలి ముసుగులోంచి బైటకు రాలేను చెయ్యి చాచి ముసుగులోంచి ఏపని చెయ్యలేను . చేస్తున్న వైద్యాన్ని ఆపలేను వెర్రి దానిలా తీవ్రంగా ప్రార్థిస్తున్నాను. దేవా ఇప్పుడు కృపను దయచెయ్యి. కృపను చూపించు నేను ఆవిధంగా ప్రార్థించిన తరువాత ముక్కు దురద ఆగిపోయిందని చెప్పాడు.

నేను, జానీ ఈ విధంగా విపరీత వేదనను అనుభవిస్తూ మాపని ముగిసి పోయిందను కుంటున్న సమయంలో ఏదో అద్భుత రీతిగా మేము ఆ బాధ నుండి తప్పించ బడిన కథలు ఉన్నాయి. ఏదో ఒక వచనం, లేదా ఏదో ఒక ఆలోచన సాధారణంగా మనుషులకు కలుగు శోధన తప్ప మరి ఇంకేమియు మాకు కలుగ లేదనే ఆలోచనలో ఆదరణ లభిస్తుంది. ఐతే కొన్ని సార్లు దేవుడు, సహాయం కోరినప్పుడు రాకపోయినా, సమయానికి తప్పక వస్తాడు.స్థిరమైనవిశ్వాసం కలిగి ఉండట మంటే ఇది నా అనుభవాలు దేవుని గురించి మరో విధంగా చెపుతాయి.

బాధలో ఉన్నప్పుడు, నిరాశాలో  పడిపోయి నప్పుడు. అలసినపుడు ఈ వాక్యాన్ని చదువుతాను. ఆ వాక్యం లోని వాగ్దానాన్ని బలంగా పట్టుకుని ప్రార్థన చేస్తుంటాను. ప్రభువా నన్ను కాపాడు, బాధను తీసివేయి.

సరే  వచ్చేవారాం కూడా మనం ఈ అంశం పై చర్చను కొనసాగించబోతున్నాం. J oni, Michaelలు ఈ చర్చను కొనసాగించబోతున్నారు. నిరాశ, కృంగుదల  తోటి మనం వదలని నొప్పిని గురించి కూడా వచ్చేవారం చర్చించ

బోతున్నాము. ఎందుకంటే మీకు వచ్చిన వ్యాధి వలన సదా నొప్పితో భాదపడు తున్నపుడు సులభంగా మనం నిరాశలో పడి కృంగుదలలోకి వెళ్లి పోతాము.మీరిద్దరూ దీన్ని అనుభవించారు. ఈ ప్రోగ్రాంను చూస్తున పలువురికి ఇదే అనుభవం ఉన్నది. ప్రజలారా, వచ్చేవారాం కలుద్దాం మనం ఈ ప్రసంగాశాల్ని చర్చించబోతున్నాం.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org